క్లుప్తంగా

మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా శ్రీనివాస్‌యాదవ్



మర్రిగూడ : మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లికి చెందిన నక్క శ్రీనివాస్‌యాదవ్ నియామకమయ్యారు. అదే విధంగా తమ్మడపల్లికి చెందిన మేకల జగన్‌రెడ్డి, యరగండ్లపల్లికి చెందిన జమ్ముల వెంకటేష్‌గౌడ్, కొట్టాలకు చెందిన గంట మల్లయ్యలు మార్కెట్ కమిటీ మెంబర్లుగా నియామకమయ్యారు.

జిల్లా కార్యదర్శిగా అద్దంకి సునిల్



నల్లగొండ: పీఆర్‌టీయూ నూతన కమిటీని ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డీవీఎస్, ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి జానిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా అద్దంకి సునిల్ ఎన్నికయ్యారు. అనంతరం సునిల్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పీసీసీ అధ్యక్షుడికి సత్కారం



మహేష్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న గౌడ విద్యార్థి సంఘం నాయకులు

నకిరేకల్ : టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం నకిరేకల్‌కు చెందిన గౌడ విద్యార్థి సంఘం నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంగలి గోపిగౌడ్, దండెపల్లి మనోజ్, రాజేష్, బత్తిన ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు..

నల్లగొండ టౌన్: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ఆదివారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ల జేఏసీ ప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానించారు. తమ వేదికకు మంత్రి సీతక్కను గౌరవ అధ్యక్షురాలిగా రాష్ట్ర సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిండె ఆనందరావు పటేల్, రాష్ట్ర కోశాధికారి ఆకునూరి మల్లికార్జున్‌గౌడ్ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి..



చంద్రమౌళిని సన్మానిస్తున్న కోటిరెడ్డి

నల్లగొండ: విద్యార్థులను భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలో జరిగిన ఉపాధ్యాయుడు గోసిక చంద్రమౌళి పదవీ విరమణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పున్న గణేశ్, ఇబ్రహీం, తిప్పర్తి మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, మహేష్ కుమార్, ప్రదీప్‌కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

మర్రిగూడ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మర్రిగూడ మండలంలోని ఇందుర్తి గ్రామంలో సీపీఎం గ్రామశాఖ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మర్రిగూడ సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు సీపీఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, నీలకంఠం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, ఏర్పుల దుర్గమ్మ, గిరి వెంకటయ్య, గడగోటి వెంకన్న, రాఘవేంద్ర, భిక్షం, సులోచన తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లు అందజేస్తున్న అబ్బగోని రమేష్

నల్లగొండటౌన్: అబాకస్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు విద్యలో మరింత నైపుణ్యం పెంపొందించుకోవచ్చని మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ అన్నారు. ఆదివారం సిప్ అబాకస్ ఇనిస్టిట్యూట్‌లో డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ హెడ్ భవాని, మహేష్, యూవీన్, యశ్వంత్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



తాను పొందిన అవార్డులతో పల్లె కిశోర్‌కుమార్

భళా.. పోలీస్

- ఓవైపు ఏఆర్‌ఎస్‌ఐగా విధులు.. మరో వైపు ఫౌండేషన్లు ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు
- కళాకారుడిగానూ రాణిస్తున్న పల్లె కిశోర్‌కుమార్
- అనేక అవార్డులు ఆయన సొంతం

అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వృత్తికి న్యాయం చేస్తూ.. మరోవైపు కళాకారుడిగా, సామాజిక సేవకుడిగా ప్రవృత్తిలో రాణిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన పల్లె కిశోర్‌కుమార్. ఓ వైపు ఏఆర్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తూనే పేదలకు సేవచేస్తున్నారు. కరోనా సమయంలో ఎంతోమంది అభాగ్యులకు అండగా నిలిచారు. తనలో దాగి ఉన్న కళను ప్రదర్శిస్తూ స్టేజీ షోలు నిర్వహిస్తూ తన ప్రతిభతో పలు అవార్డులు ఆయన సొంతం చేసుకుంటున్నారు.

వృత్తి ప్రవృత్తి

నల్లగొండ టౌన్: సూర్యాపేట పోలీస్ కార్యాలయంలో ఏఆర్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన డాక్టర్ పల్లె కిశోర్‌కుమార్ నల్లగొండలో స్థిరపడ్డారు. ఫౌండేషన్లు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు తబలా వాయిద్యకారుడిగా, స్టేజీ గాయకుడిగా కళారంగంలో రాణిస్తూ పలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు.

కరోనా సమయంలో..

పల్లె కిశోర్‌కుమార్ హెల్పింగ్ హ్యాండ్స్, జనమైత్రి ఫౌండేషన్లు ఏర్పాటు చేసి కరోనా సమయంలో వందలాది మందికి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు, ఆహార పొట్లాలు అందజేశారు. కరోనాతో మరణించిన వారి అంత్యక్రియలను ఫౌండేషన్ ద్వారా నిర్వహించారు. అదేవిధంగా అనాథలైన వృద్ధులకు భోజన వసతి కల్పించడంతోపాటు ఫౌండేషన్ ద్వారా వందలాది మందికి దుప్పట్లు అందజేశారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. చలివేంద్రం కూడా ఏర్పాటు చేసి బాటసారులకు మంచినీటిని అందించారు. తబలా వాయిద్యకారుడిగా తెలుగు నాటక రంగ పద్యాలను స్వర మాధురి ఆర్కెస్ట్రా ద్వారా ఢిల్లీ, చెన్నయ్, బెంగళూర్, హైదరాబాద్, వరంగల్, రాజమండ్రి, ఖమ్మం నగరాల్లో పలు ఈవెంట్లు నిర్వహించి కళారంగంపై మక్కువ చాటుకున్నారు. చదువుకున్న నాటి నుంచే పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న కిశోర్‌కుమార్.. సామాజిక సేవపై ఆసక్తిని పెంచుకుని పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అందుకున్న అవార్డులు..

కిశోర్‌కుమార్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు కళారంగానికి అందించిన సేవలు గుర్తించి అనేక సంస్థలు అవార్డులతో సత్కరించాయి. హాస్య వేదిక్ కల్చర్ రీసెర్చి యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేటు ప్రదానం చేసింది వల్లూరి ఫౌండేషన్ నుంచి నంది అవార్డు, ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి నుంచి నంది అవార్డు, ది అమెరికన్ యూనివర్సిటీ యూఎస్‌ఏ నేషనల్ అవార్డులను చెన్నయ్‌లో అందుకున్నారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రజాస మితి నుంచి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఖమ్మంలో అందుకున్నారు. ఇటీవల ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డును హైదరాబాద్‌లో అందుకున్నారు. లెజెండరీ ఇండియన్ నేషనల్ అవార్డు, మహాకవి జాషువా అవార్డు, కాకతీయ వైభవం కీర్తి పురస్కారం, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ అవార్డులు సాధించారు. సంఘమిత్ర జాతీయ పురస్కారాన్ని ఢిల్లీలో అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఎక్సలెన్స్ నేషనల్ అవార్డు అందుకున్నారు. పోలీసు అధికారులు అందిస్తున్న సహకారాలతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కిశోర్‌కుమార్ తెలిపారు.



స్వర మాధురి ప్రోగ్రాంలో తబలా వాయిస్తున్న డాక్టర్ పల్లె కిశోర్‌కుమార్



హర్యానా గవర్నర్ దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కిశోర్

భక్తిశ్రద్ధలతో దుర్గాదేవికి అభిషేకం



పూజలో పాల్గొన్న కంచర్ల భూపాల్‌రెడ్డి



హాజరైన దుర్గామాత భక్తులు

రామగిరి (నల్లగొండ): పట్టణంలోని శివాజీనగర్‌లో ఆదివారం కరిష్మా భవాని మాత ఆధ్వర్యంలో దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వెంకన్న గురుస్వామి, కంజర శ్రీను, అశోక్ గురుస్వామి, సాల్వేరు అండాల్, చింతకుంట్ల శోభన్ బాబు, రవి, నారగోని వెంకన్న, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు దేవేందర్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే పేదరిక నిర్మూలన సాధ్యం



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

కేతేపల్లి: కమ్యూనిస్టుల విధానాలతోనే దేశంలో నిరుద్యోగం, పేదరిక నిర్మూలన సాధ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో నిర్వహించిన సీపీఎం 15వ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు ఎల్.రాజు, బాగ్యమ సుంకరి సత్తయ్య, నీలం సైదులు, చెరుకు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నిండిన పెద్దచెరువు



చెరువులో పూజలు చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పెద్దచెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగుపోస్తుంది. పిలాయిపల్లి కాల్వ ద్వారా నీరు చెరువులోకి వచ్చి చేరడంతో చెరువు పూర్తిస్థాయిలో నిండింది. ఆదివారం ఆ గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం ఆధ్వర్యంలో నాయకులు, రైతులు చెరువు వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నలభై ఏళ్ల తరువాత ఈ చెరువు పూర్తిస్థాయిలో నిండడంతో ఆ గ్రామంలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బొంతల రామకృష్ణారెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జినుకల ప్రభాకర్, నాతి శ్రీనివాస్‌గౌడ్, పైళ్ల రఘుమారెడ్డి, మర్రి నర్సింహ, బైకాని నర్సింహ, గోలి ఆంజనేయులు, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డికి అవార్డు



అవార్డు అందుకుంటున్న అశోక్‌రెడ్డి

నల్లగొండ టౌన్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 2023–24 సంవత్సరానికి మొదటి రీజియన్ చైర్‌పర్సన్‌గా నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు సంబంధించి అవార్డును గట్టుపల్లి అశోక్‌రెడ్డి, ఉత్తమ జోన్ చైర్ పర్సన్‌గా యర్రమాద శ్రీనివాస్ అందుకున్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డులను వారికి క్లబ్ జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, కేవీ ప్రసాద్ అందజేశారు.

కోటి మొక్కలను పెంచడమే లక్ష్యం

నకిరేకల్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా నకిరేకల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఒక కోటి మొక్కలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్ తెలిపారు. నకిరేకల్‌లో ఆదివారం నిర్వహించిన వాసవి క్లబ్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలు, క్లబ్ సభ్యులతో ఐదు వేల సీడ్ బాల్స్ తయారు చేయిస్తామన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల రామకృష్ణ, కపుల్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, కపుల్ క్లబ్ ప్రతినిధులు వీరవెల్లి రఘునాథ్, దేవరశెట్టి సత్యనారాయణ, ఉప్పల సంతోష్, చందా కిష్టయ్య, రామన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నార్కట్‌పల్లి : టీఎస్ యూటీఎఫ్ నార్కట్‌పల్లి మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నర్ర రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆది నారాయణ, కోశాధికారిగా యనమళ్ల నరేష్, ఉపాధ్యక్షులుగా దారమల విజయ్‌పాల్, బండారు రేవతి, కన్వీనర్‌గా నాగబాబు, కార్యదర్శులుగా ధర్మయ్య, రవి, ప్రతాప్‌రెడ్డి, సతీష్‌కుమార్, సురేష్, ఆయేషా జబీన్‌లను ఎన్నికయ్యారు.

మాజీ గవర్నర్‌ను కలిసిన చొక్కారావు

నల్లగొండ టూటౌన్ : ఇటీవల బీజేపీలో చేరిన ఏఐసీసీ ఉపాధ్యక్షుడు పానుగోటి చొక్కారావు హైదరాబాద్‌లో శనివారం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావును కలిశారు. ఈ సందర్భంగా చొక్కారావును విద్యాసాగర్‌రావు అభినందించారు.

ఎన్‌జి కొత్తపల్లి విద్యార్థి ప్రతిభ



మెడల్స్, సర్టిఫికెట్లతో పుట్ట ప్రతీక్

శాలిగౌరారం : మండలంలోని ఎన్‌జి కొత్తపల్లి గ్రామానికి చెందిన పుట్ట ప్రతీక్ అండర్–14 రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో జూడో క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించాడు. ప్రతీక్ ప్రస్తుతం హైద్రాబాద్‌లోని హకీంపేటలో గల ప్రభుత్వ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 24న హైదరాబాద్‌లో జరిగిన అండర్–14 విభాగం స్కూల్ గేమ్స్‌లో జూడో క్రీడలో మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ అంతర్‌జిల్లా పోటీల్లో బంగారు పతకాన్ని సాధించాడు. ఈ నెల 25, 26న వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకాన్ని సాధించాడు.

‘సభ్యత్వ నమోదుకు విశేష స్పందన’

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం డిజిటల్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 18వ వార్డులో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదులో నకిరేకల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఆన్‌లైన్ సభ్యత్వ నమోదుకు రూ.100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దైద స్వప్న, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి పోస్టర్ విడుదల



చిట్యాల: పట్టణంలోని శ్రీ కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రచార పోస్టర్లను ఆదివారం ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, రంగా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, కాకులారపు బొర్రారెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, ఆగు అశోక్, జిట్ట చంద్రకాంత్, జిట్ట మల్లేష్, చిన్నపాక నాగరాజు, బుద్ధ విమల, గంజి వెంకటేశం, రుద్రారపు లింగస్వామి, వనమా నిఖిల్‌కుమార్, జిట్ట సాయిలు పాల్గొన్నారు.

రెండేళ్లలో మళ్లీ బీఆర్‌ఎస్ పాలన

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ పాలన రాబోతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలు అమలైనట్లు సీఎం రేవంత్‌రెడ్డికి నమ్మకం ఉంటే ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ఎన్నికల కోసం రెఫరెండం పెట్టాలన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి తీరుతానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మోసం చేసిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. నేడు రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పెండెం సదానందం, రాచకొండ వెంకన్న గౌడ్, పల్లె విజయ్, పేర్ల కృష్ణకాంత్, నోముల కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి



తిప్పర్తి : సభ్యత్వ నమోదులో పాల్గొన్న గోలి మధుసూదన్‌రెడ్డి

కనగల్: బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం దోరెపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు పులకర భిక్షం, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, బూత్ అధ్యక్షుడు బైరగోని శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మాదగోని ఏడుకొండలు, బీజేవైఎం మండల అధ్యక్షుడు మారగొని సురేష్, సైదులు, రవి, శ్రీను, నరేందర్, తిరుమలేష్, రమేష్, ఏడుకొండలు, అశోక్ ,శంకర్, నగేష్, చిన్నపాక అశోక్, లింగయ్య, యాదయ్య, సాయిలు, శ్రీధర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

తిప్పర్తి : అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలోని రాజుపేట గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సభ్యత్వ ప్రముఖ్ చింతరెడ్డి సందీప్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లే ప్రకాశ్, బైరోజు శ్రీను, కల్యాణ్, నాగార్జున, మహేష్, నాగరాజు, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కనగల్: మండల పరిధిలోని ఎం గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ నాగులవంచ శేఖర్‌రావు తల్లి నాగులవంచ సక్కుబాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం సక్కుబాయమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేఖర్‌రావును పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య, ఎస్కే కరీంపాషా, కనగల్, జి ఎడవెల్లి సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, రామగిరి శ్రీధర్‌రావు, గోన రవీందర్‌రావు, పార్టీ కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, పాలకూరి సైదులు, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, బోయపల్లి జానయ్య, కడారి కృష్ణయ్య, బీరెల్లి నాగరాజు, నరసింహ, కోటేశ్వరరావు, బాణాల రవి, ఐతరాజు కోటేష్ , సిర్సువాడ గోపి, రాయల గిరి పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం



నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న 1990-91 బ్యాచ్ విద్యార్థులు



నార్కట్‌పల్లి : సమ్మేళనంలో పాల్గొన్న నలంద విద్యాలయం పూర్వ విద్యార్థులు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1990–91 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. దాదాపు 180 మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాడు వారికి పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అప్పటి హెచ్ఎం ముస్కు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, జనార్దన్‌రెడ్డి, కమలమ్మ, నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు బొల్లికొండ లింగయ్య, వంటిపాక సోమష్, బి.కిరణ్, సుల్తాన్ వెంకటేశ్వర్లు, వెంకన్న, అంజయ్య, యశోద, గోవింద్, చంద్రయ్య, మల్లయ్య, మాధవి, సుధాకర్, కొండ సైదులు, జరీనాబేగం, లక్ష్మీ, సరళ, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని నలంద విద్యాలయంలో 2002–03లో విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నడింపల్లి స్వరూపరాణి, సిద్దగోని సంధ్యారాణి, మారుతి రుద్రమ్మ, గుంటోజు రమేష్, బొబ్బిలి మధు, జొన్నలగడ్డ రాజశేఖర్‌రెడ్డి, బోయపల్లి శ్రవన్‌కుమార్, వడ్డి గుంట రాము, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

కట్టంగూర్ : మండలకేంద్రం నుంచి ఈదులూరు, పరడ గ్రామాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా మారబోయిన లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా నార్ల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చెరుకు పెద్దులు, మురారి మోహన్, చిలుముల రామస్వామి, శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.